# మాయాపంచకమ్

నిరుపమనిత్యనిరంశకేఽప్యఖణ్డే
మయి చితి సర్వవికల్పనాదిశూన్యే,
ఘటయతి జగదీశ జీవభేదం
త్వఘటిత ఘటనాపటీయసీ మాయా .

శ్రుతిశతనిగమాన్తశోధకా న
ప్యహహ! ధనాదిదర్శనేన సద్యః,
కలుషయతి చతుష్పదాద్యభిన్నాన్
త్వఘటిత ఘటనాపటీయసీ మాయా .

సుఖచిదఖణ్డబోధ మద్వితీయం
వియదనలాది వినిర్మితే నియోజ్య,
భ్రమయతి భ్రమసాగరే నితాన్తం
త్వఘటిత ఘటనాపటీయసీ మాయా .

నిత్యుడను, నిరుపముడను, అంశములేనివాడను, అఖండుడను, జ్ఞానస్వరూపుడను అగు నాయందు మాయ - జగత్తు, ఈశ్వరుడు, జీవుడు అను భేదమును కలుగజేయుచున్నది. ఈ మాయ జరగనివానిని జరిగేవానిగా చూపడంలో ఎంత సమర్ధవంతమైనది!

వేదవాక్యములతో, ఉపనిషత్సూక్తులతో ప్రభోధమొనర్చి, పశుతుల్యులగు మానవులను సంస్కరించిననూ, అహా! ఈ మాయ వారికి భోగభాగ్యములు సమకూర్చి వారిని కలుషితము చేయుచున్నది. ఈ మాయ అసత్యమును సత్యమని చూపడంలో ఎంత సమర్ధవంతంగావుంది!

అఖండసచ్చిదానంద సుఖబోధస్వరూపమగు ఆత్మను ఈ మాయ - భూమి, ఆకాశము, వాయువు, అగ్ని, నీరు అనే పంచభూతాలతో నిర్మించబడిన సంసారసాగరములోనికి బడవైచి, నిరంతరము కొట్టుకొనునట్లు చేయుచున్నది! ఈ మాయ అసత్యమును సత్యమని చూపడంలో ఎంత సమర్ధవంతంగావుంది!

అపగతగుణజాతివర్ణ భేదే
సుఖచితి విప్ర విశా ద్యహఙ్కృతిం చ,

స్ఫుటయతి సుతదారగేహ మోహం
త్వఘటిత ఘటనాపటీయసీ మాయా .

విధిహరహరివిభేదమప్యఖణ్డే
బత విరచయ్య బుధానపి ప్రకామమ్
,భ్రమయతి హరిహర భేదభావా
నఘటిత ఘటనాపటీయసీ మాయా .

ఈ మాయ గుణవర్ణజాతిభేదరహితుడును, సుఖచిత్స్వరూపుడును నగు ఆత్మయందు బ్రాహ్మణవైశ్యాదిరూపమగు అహంకారమును, వీరు నా పుత్రులు, భార్య, ఇది నా గృహము అనే మోహమును కలుగచేస్తోంది. ఈ మాయ అసత్య మును సత్యమనిచూపడంలో ఎంతసమర్ధవంతంగావుంది!

ఈ మాయ అఖండస్వరూపానికి ఇది బ్రహ్మ, ఇది విష్ణువు, ఇది శివుడు అనే భేదములను నిర్మించి, పండిత శ్రేష్ఠులగు వారినిగూడ వీరు శైవులు వీరు వైష్ణవులు అనే భ్రమకలిగిస్తోంది. ఈ మాయ అసత్యమును సత్యమనిచూపడం లో ఎంతసమర్ధవంతంగావుంది!

ఇది శంకర భగవత్పాద విరచిత మాయాపంచకము ।